# వెలవెలబోయిన ఆదర్శం

## కె.వి.వి. సత్యనారాయణరాజు

నాలుగంకెల జీతమూ, బాదర బందీలు లేని జీవితమూ, తగిన వయసూ ఉన్న మగాడి కోసం చాలా మంది ఆడపిల్లల తల్లిదండ్రులు వెదుకుతూ ఉంటారు

కిషోర్ జీతం ఇంకా నాలుగంకెలకు చేరుకోక పోయినా, అతడికి పెళ్ళి కావల్సిన చెల్లెలూ, చదువుకొని పైకి రావలసిన తమ్ముడూ ఉన్నా, వీటన్నిటి కంటే ఎక్కువగా - అతడి భార్య ఆరు నెలల పసిగుడ్డు నొదిలేసి పైలోకాలకు వెళ్ళిపోయినా కూడా, పెళ్ళిళ్ళ మార్కెట్లో అతడి డిమాండ్ తగ్గలేదు.

అతణ్ణి కన్న తల్లిదండ్రులతో పాటు, అతడి భార్య పోయిందని ఆనోటా ఈ నోటా విన్నవాళ్ళూ - అతడికి విశ్రాంతి లేకుండా చేసి, తమ అమ్మాయి కోసం కాకపోయినా, కళ్ళయినా తెరవని పసికందు కోసమైనా, అతడు వీలైనంత త్వరగా పెళ్ళి చేసుకొని తీరాలని పోరి అతణ్ణి పునర్వివాహానికి ఒప్పించ గలిగారు

చనిపోయిన భార్య మీద అతడికున్న ప్రేమకూ, అతడు పునర్వివాహానికి సుముఖుడు కావడానికీ సంబంధం లేదు బిడ్డ నొదిలేసి పైలోకాలకు వెళ్ళి పోయిన భార్యను వీలైనంత త్వరలో మరచి పోయి మరో అప్సరస మెళ్ళో తాళిగట్టి ఆమెతో స్వర్గ సుఖాలనుభవించాలనే ఉద్దేశమూ అతడికి లేదు.

భార్య తనకు మిగిల్చిపోయిన బిడ్డను పెంచి పెద్ద జేసే బాధ్యత తీసుకో గల వాళ్ళెవరూ లేక పోవడం, ఎక్కువగా ఎవరితోనూ కలియని స్వభావం గల తన లాంటి వాడి ఒంటరితనాన్ని పోగొట్టేందుకు ఓ తోడు తప్పని సరిగా కావాలని అనిపించడానికి తోడు- మగాడి జీవితంలో సహధర్మ చారిణి ఆవశ్యకతను నొక్కి వివరించే వాళ్ళ ధాటి రోజు రోజుకూ ఎక్కువ కావడం - అతణ్ణి పునర్వివాహానికి సుముఖుణ్ణి చేశాయి

పునర్వివాహానికి సిద్ధపడే చాలామంది మగవాళ్ళు ఇవన్నీ ఆలోచించక పోవచ్చు. కానీ వాళ్ళంతా అందుకు సుముఖులు కావడానికి కారణాలు - చాలా వరకూ అంతర్గతంగా అవే. అయితే, మిగిలిన వాళ్ళకు భిన్నంగా అతడో నిర్ణయం తీసుకున్నాడు.

క్యూలో నిలబడ్డ కన్నెపిల్లల్లో ఒకరిని కాకుండా, భర్త చనిపోయిన స్త్రీని వివాహం చేసుకుంటానని అతడన్నపు అతడి తల్లిదండ్రులు- వెఱ్ఱివాణ్ణి చూసినట్టు చూశారతణ్ణి. ఏదో విధంగా తమ గుండెల మీది కుంపట్లను దింపుకుందామనుకొన్న ఆడపిల్లల తల్లి దండ్రులు హతాశులయ్యారు. ఎంతో మంది ఎన్నో విధాలుగా చెప్పి చూశారు

వారందరికీ అతడొకే సమాధానం చెప్పాడు- 'మీ అమ్మాయిని ఓ రెండో పెళ్ళి వాడికిచ్చేందుకు మీకు అభ్యంతరం లేకపోవచ్చు మీ ఆర్థిక పరిస్థితి తెలిసిన మీ అమ్మాయి కూడా నాలాంటి వాణ్ణి చేసుకునేందుకు సుముఖురాలై ఉండవచ్చు.

కానీ ఒకసారి పెళ్ళయిన వ్యక్తిగా నా అర్హతేమిటో నాకు తెలుసు అందుకే ఈ విషయంలో దయచేసి నన్నిబ్బంది పెట్టకండి మీరు నాకు తగిన వాళ్ళు కాదని నేనీ సంబంధం తిరస్కరిస్తున్నానని గాక నేనే మీకు తగననే ఉద్దేశంతో మీరు ఆలోచించండి. మీకూ పెద్దగా బాధ ఉండదు."

అతడి నిర్ణయం విన్న వెనుకటి తరం వాళ్ళు- వెనుకగా వాఖ్యానాలు చేశారు- 'పిదపకాలం బుద్ధులు కాకపోతే మొగుడు చచ్చిన దాన్ని చేసుకుని ఉద్ధరిస్తానంటాడేవిటి?' - అని

ఎంత మంది ఎన్ని విధాలుగా చెప్పి చూసినా తన నిర్ణయాన్ని మాత్రం మార్చుకోదలచు కోలేదతడు.

విధవా వివాహ లడపాదడపా అక్కడక్కడా జరుగుతున్నాయంటే అందుకు కారణం - మగవాళ్ళలోని విశాల హృదయం కాక, ఆ విధవల వెనుక ఉన్నడబ్బూ, ఇతర పరిస్థితులూ అందుకు దోహదం చేస్తున్నాయనే విషయం అతడికి ఆ తర్వాత తెలిసింది.

అర్థాంతరంగా అల్లుళ్ళను కోల్పోయిన కొందరి దృష్టి కతడి విషయం వెళ్ళినా, కన్నె పిల్లల్ని కాదని విధవనే చేసుకుంటానని అతడు పట్టు బట్టడానికి గల కారణాలన్వేషించి - అతడికి స్క్రూ లూజ్ కావడమే అందుకు కారణమై ఉంటుందనే అవగాహనకొచ్చి - అతడి ఆదర్శం వాళ్ళకు తల తిక్కగా అనిపించడంతో, ఇటువంటి తలతిక్క వాడికి తల చెడిన తమ కూతుళ్ళనిస్తే తరువాత తమ తల చెడుతుందేమో ననే అనుమానంతో వాళ్ళూ ముందుకు రాలేదు

విధవలను వివాహం చేసుకునేందుకెవరూ ముందుకు రారని గోలగా అరిచే సమాజం - తనలాంటి వాడొక దందుకు సిద్ధంగా ఉన్నా ఉపయోగించు కొనక పోవడాన్నేవిధంగా అర్థం చేసుకోవాలో తెలియక, మళ్ళీ పెళ్ళి చేసుకోవాలనే ఆలోచనను తాత్కాలికంగా పక్కకు నెట్టి రోజులు వెళ్ళ దీయడం ప్రారంభించాడు కిషోర్.

అదే సమయంలో అతడు పనిచేస్తున్న ఆఫీసకు ట్రాన్స్‌ఫరై వచ్చింది లావణ్య.

సగటు మగవాడిష్టపడే లక్షణాలామెలో పుష్కలంగా ఉన్నా, మొదటి చూపులో అతడి నాకర్షించింది- బొట్టు లేని ఆమె మొహం.

ఆరాతీస్తే - ఆమె భర్త రెండేళ్ళ క్రితం యాక్సిడెంట్‌లో పోయాడని, ఆమెకుద్యోగం చేయాల్సిన అవసరం లేక పోయినా, కాలక్షేపం కోసం, చేస్తున్న ఉద్యోగాన్ని కంటిన్యూ చేస్తోందని తెలిసింది. ఈ వివరాలు తెలిశాక ఏ మాత్రమూ ఆలస్యం చేయకుండా ఆమె దగ్గరకు వెళ్ళి అన్నాడు కిషోర్, "మీకభ్యంతరం లేక పోతే నా కోసం ఓ గంట స్పేర్ చేయగలరా?"

తలెత్తి చూసి సన్నగా నవ్విందామె

'ఆ మొహాన్న బొట్టుంటే ఆ నవ్వు ఇంకెంత మనోహరంగా ఉండేదో కదా?' అనుకున్నాడాక్షణాన. అదే మాట తను అన్నపుడు ఆమె మొహంలో వెలిగే కాంతుల్ని చూసేక్షణం కోసం ఎదురు చూస్తూ సాయంత్రం వరకూ గడిపేశాడు

అయిదయ్యాక లావణ్య అతడి టేబిల్ దగ్గరకొచ్చి అంది, "వెడదామా?"

తలెత్తి చూశాడు కిషోర్ ఉదయం అతడు చూసిన చిరునవ్వింకా ఆమె మొహంలోంచి చెరిగి పోలేదు లేచి నిలబడి ఆమెతో కలిసి నడిచాడు

ఆఫీస్ బయటి కొచ్చాకా అడిగిందామె- "ఎటు?"

కుడిచేతి వైపు వెళితే మెయిన్ బజారు లోకీ, ఎడమవైపు వెళితే బీచ్‌కూ దారితీస్తుందారోడ్డు.

"పదండి" అన్నాడు బీచ్‌వైపునడుస్తూ.

సముద్రం మీది నుంచి విసురుగా వీస్తున్న గాలికి ఎగిరిన ఆమె పవిట రెండు మూడు సార్లతడి మొహాన్ని కప్పేసింది. 'సారీ' అంటూ అందంగా నవ్వి పవిట సరిజేసుకుందామె.

కాస్సేపట్లో జనసమ్మర్దం లేని చోట ఎదు రెదురుగా కూర్చున్నారిద్దరూ. రెండు చేతులతోనూ మోకాళ్ళను చుట్టి ముందుకూ, వెనక్కూ ఊగుతూ అంది లావణ్య- "చెప్పండి, ఏం మాట్లాడాలను కుంటున్నారు నాతో?"

ఆమె చొరవ అతడికి ముచ్చట కలిగించింది

'మీ భర్త సిగరెట్లు కాల్చేవారా. ..?" అంటూ జేబులోంచి సిగరెట్ పాకెట్ బయటకు తీయ బోయి నాలిక్కరుచుకొని, "అయామ్ సారీ . అనవసరంగా ఆయన్ను మీకు గుర్తు చేశానేమో?..." అని ఆగిపోయాడు కిషోర్.

ఒక్కక్షణం ఆమె తడబడింది. అంతలోనే మామూలుగా అవుతూ అంది లావణ్య, "ఫర్వాలేదు. మీరాయన్ని గుర్తు చేసినందుకు నేనేమీ బాధ పడటం లేదు..... మీరు సిగరెట్ కాల్చుకోవడానికి నాకేమీ అభ్యంతరం లేదు."

"థ్యాంక్యూ," అంటూ సిగరెట్ వెలిగించి గాలిలోకి పొగవదులుతూ అన్నాడు."నా భార్య నన్నొదిలి మీ భర్త వెళ్ళిన చోటికే వెళ్ళింది. మీలాగే నేనూ ఒంటరిని. మీ కభ్యంతరం లేని పక్షంలో మీ భర్త స్థానాన్ని నేను తీసుకోవాలను కుంటున్నాను".

ఈసారామె ముఖకవళికలు మారిపోయాయి.

"యూమీన్.... అంటే, మీరు.... నన్ను పెళ్ళి చేసుకుంటానంటారా?" అంది లావణ్య నెమ్మదిగా.

తనాశించిన మెరుపు ఆమె కళ్ళలో కనబడక పోవడంతో కిషోర్ నిరుత్సాహం చెందినా, "అవును అందుకు మీరిష్ట పడిన పక్షంలో నే" అన్నాడు

'నా కంత అదృష్టమా? అంటుందనుకొన్న లావణ్య ఏమీ మాట్లాడకుండా తల దించుకొని ఆలోచనలో పడడాన్ని అర్థం చేసుకునేందుకు- ఆడవాళ్ళ మీద అతడి కున్న అవగాహన చాలలేదు

అందుకే ఏం మాట్లాడాలో తెలియక, చెప్పండి- మీ కిష్టం లేదా?' అన్నాడు

తలెత్తి అతడి వైపు చూసిందామె ఆమె కళ్ళలో వ్యక్తమైన భావాన్నెంత అర్థం చేసుకుందా మన్నా అతడికి సాధ్యం కాలేదు

"మీ మీద జాలితో నేనీ పెళ్ళికి ఒప్పుకోవడం లేదు నాలాగే మీకూ ఇంకా చాలా వయసుంది గతించిన మన సహచరుల మీద మనకెంత ప్రేమ ఉన్నా – మన భవిష్యత్తు సుఖంగా గడిచేందుకది అడ్డురాకూడ దని నా అభిప్రాయం" ఆమె ముఖకవళికలను గమనిస్తూ తిరిగి అన్నాడు కిషోర్

లావణ్య చిరునవ్వు నవ్వి అంది- "మీ అభిప్రాయాన్ని కాదనలేను నిజానికి మీ మగవాళ్ళకు ఎన్నిసార్లైనా కన్నె పిల్లలతో పెళ్ళిళ్ళయ్యే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి మన ప్రస్తుత సమాజంలో

మీరు 'ఊ' అంటే నిమిషాల మీద తమ కుమార్తెల నిచ్చి పెళ్ళి చేసేందుకు సిద్ధంగా ఎంతో మంది ఉంటారు. అయినా మీరు, నాలాంటి స్త్రీని వివాహం చేసుకోవాలని నిర్ణయించు కోవడం, అంతకంటే ఎక్కువగా ఆ విషయమై నన్ను ఒప్పించ జూడడం – ఎంతైనా అభినందనీయం' అందుకు మిమ్మల్ని మనఃస్ఫూర్తిగా అభినందిస్తున్నాను

కానీ నా ఆశయం ... నిజానికది ఆశయం కాదేమో సమాజం దృష్టిలో? బహుశః చాలా మంది దృష్టిలో మూర్ఖత్వం క్రిందికి వస్తుందేమో? అయినా నా నిర్ణయం నేను మార్చుకోదలచుకోలేదు "

తను చెప్పిన విషయాన్ని ఒప్పుకుంటూ తన నిర్ణయాన్నభినందించిన లావణ్య, అలాతిరకాసుగా మాట్లాడడంతో ఆమె మనసులో ఏం ఉందో ఎంత మాత్రమూ అర్థం కాలేదతడికి

అతడి మొహంలోని ప్రశ్నార్థకాన్ని గమనించి అందామె, 'మీరే కాదు, బహుశః ఎవరూ నా మనసులో ఏం ఉందో ఊహించలేరు కానీ అదేమిటో మీ కిప్పుడు చెప్పను ఈ సరికి మీకర్థమయ్యే ఉంటుంది- మీతో వివాహానికి నేను సుముఖంగా లేనని

కిషోర్‌కిది షాక్ తన ప్రపోజల్ నామె తిరస్కరిస్తుందని అతడనుకొని ఉంటే తన నిర్ణయాన్నామె ముందుంచడాని కంత త్వరపడి ఉండే వాడు కాదేమో?


వివర్ణమైన తన మొహంలో వ్యక్తమైన భావాలను దాచుకొనే ప్రయత్నం చేస్తూ, "ఇట్సాల్‌రైట్...... 'మీ కిష్టమైన పక్షంలో నే? – అని ముందే చెప్పానుగా? మీ మనసేమిటో తెలుసుకోకుండా చొరవ తీసుకున్నం దుకు మన్నించండి " అని లేవ బోయాడతడు.

అతడి చేయి పట్టుకొని కూర్చోబెడుతూ అందామె- మీ మనసు తిన్న దెబ్బ మామూలుది కాదని నాకు తెలుసు తాత్కాలికంగానే అయినా మీకు కలిగిన మనస్తాపం పోగొట్టడం నా విధి

మీ భార్య మరణించారు కనుక ఓ భర్తృహీనను చేసుకోవడం సముచితం అని మీరనుకున్నారు అలా జరిగితే ఒకరి మీద మరొకరికి నిరసనభావం ఉండదు కనుక జీవితం హాయిగా గడిచిపోతుందని మీ భావం

మీ ఆదర్శం మంచిదే! కానీ నా విషయం





ఆలోచిస్తే – నా భర్త గతించినా, ఆర్థికపరంగా నాక ఒడుదుడుకులూలేవు. వాట్టిమీనీటు సేతుజ్. డబ్బులేని కారణంచేత ఓ బీదకుటుంబంలో పుట్టిన పాపానికి- తనకసలు పెళ్ళవుతుందా? లేక వృద్ధ కన్యల్లో తానూ ఒకర్తెగా మిగిలిపోవాలా? అని నిరంతరమూ సతమతమయ్యే కన్నెపిల్లలతో పోలిస్తే నా పరిస్థితి ఎంతో మెరుగు. కాదంటారా?

విధవ- అనే డిస్‌క్వాలిఫికేషన్ నాకున్నా, నా సంపాదన కోసమైనా నన్ను పెళ్ళాడేందుకెవరో ఒక మగాడు ముందుకు రాకపోడు కానీ ఎప్పటికీ పెళ్ళికాదేమోనని భయపడే అటువంటి బీదకన్యలకా అవకాశం కూడా లేదుకదా?

విధవలను వివాహమాడే చాలామంది మగ వాళ్ళు- ఎదుటి వారిలో వ్యక్తమయ్యే కృతజ్ఞతా భావనకోసమే అలా చేస్తారు మీరా టైప్ కాకపోవచ్చు

బట్ ష్యూర్ . నలుగురూ చేయని పనిని లేదా

చేయడానికి వెరచే పనిని మనం చేసినపుడు తత్సమానమైన ఫలితం- కృతజ్ఞత రూపంలో కానివ్వండి అభిమానం రూపంలో కానివ్వండి- ఎదుటి వారి నుంచి ఆశించడం మానవ సహజం ఒకవేళ మీరందుకు ఎక్సెప్షన్ అయితే మీ వ్యక్తిత్వం ఎంతో గొప్పది

దయనీయ స్థితిలో ఉన్న బీదపిల్లల్లో మీరు వెదికే విదవలున్నారేమో చూడండి భర్తృహీన లెవరూ వాళ్ళలో దొరకనినాడు- ఓ కన్నెపిల్లనైనాసరే చేసుకునేందుకు వెనుకాడకండి

ఎందుకంటే విదవనే చేసుకొని తీరాలన్న మీ ఆదర్శం- నిజంగా ఎంతో అవసరమైన కన్నెపిల్లను చేసుకునేందుకు- కేవలం ఆమె కన్యకావడంవలన- అడ్డు రాకూడదు

అభినందనపూర్వకంగా ఆమె వైపు చూస్తూ అన్నాడు కిషోర్ మీరు చెప్పింది నిజం త్వరలో నేన పెళ్లి శుభవార్త మీకు తెలియ జేస్తాను లావణ్య లేచినిలబడింది త్వరలో నే నా ఆశయం ఏవిటో మీకూ చెపుతాను అంటూ

* * * * * *

ఆరు నెలల తర్వాత కిషోర్ లావణ్యను కలిశాడు. ఆమె ఇంట్లో అప్పుడతడి వెంట పద్దెనిమిదేళ్ళ యువతి ఉంది వాళ్ళిద్దర్నీ సాదరంగా ఆహ్వానించింది లావణ్య

కిషోర్ వెంటవచ్చిన యువతి అంది లావణ్యతో నా జీవితం బాగు పడడానికి కారణం మీరే పెళ్లికి ముందే నా శీలం దోచుకోబడిందనే విషయం

## మాట – బీట

అద్దం మీద అద్దంగా
తల వెంట్రుక పడినట్టుంటుంది
కాని అది అతి సన్నని బీట
అలాగే మనసుని కూడా
కత్తిలా కోసేది మరేమీ కాదు.
వెంట్రుకవాసి తేడా మాట!

-కె. గోదావరిశర్మ

## వెల వెల బోయిన ఆదర్శం

తెలిసినా కూడా ఆయన నన్ను వివాహం చేసుకునేందుకు ముందుకొచ్చారంటే- విధవా వివాహం చేసుకోవాలనే ఆయన ఆదర్శానికి నిజమైన అర్థం చెప్పి ఆయన దృష్టి నాలాంటి వాళ్ళ మీద ప్రసరించేలా చేసిన మీరే కారణం

లావణ్య కళ్ళు ఆనందంతో మెరిశాయి

ఆరాధనగా కిషోర్ వైపు చూస్తూ అంది ఆమె- వా మాటల్ని కొట్టి పారవేయకుండా నేనాశించిన దానికంటే ఉన్నతంగా ఓ శీలం చెడిన స్త్రీని చేపట్టి నా దృష్టిలో ఎంతో ఎత్తుకు ఎదిగిపోయారు

నేనప్పట్లో మీతో పెళ్ళికి సుముఖత వ్యక్తం చేయకపోవడానికి కారణం ఇప్పుడు చెపుతాను

ఓ మగవాడికి బార్య పోయినా కన్నెపిల్లల్నిచ్చేందుకు ఎంతో మంది ముందుకొస్తారు. కానీ ఓ స్త్రీకి భర్త పోతే పెళ్ళికాని ఏ యువకుడూ ఆమెను చేపట్టేందుకు ముందుకు రాడేం?

నా ప్రశ్న పిచ్చిగా ఉందేమోకదూ? కానీ నా అన్వేషణ- అలా స్వచ్ఛందంగా ముందుకొచ్చే యువకుడి కోసమే!

నా ఆశయం ఈ జన్మకు సిద్ధించకపోయినా పర్వాలేదు సమాజంలో ఉన్న ఒక అసమానతకు వ్యతిరేకంగా నిలబడగలిగానన్న తృప్తి నాకు మిగులుతుంది

పూర్వం విధవా వివాహమనే మాట వినడం కూడా ఓ పాపంగా పరిగణించేవారు. ఇప్పుడు కూడా ఆ పరిస్థితి పెద్దగా మెరుగుపడకపోయినా కొంతమంది మీలాంటి వాళ్ళు ముందుకొస్తున్నారు

ఆమాత్రానికే తృప్తిపడి చంకలు కొట్టుకుంటే ఈ స్థితిలో మార్పువచ్చే దెప్పుడు? సమాజం ముందుకు పురోగమించాలిగానీ ఎప్పుడూ ఒకే స్థితిలో ఉండిపోకూడదు

భార్యలు చనిపోయిన వాళ్ళను పెళ్ళి చేసుకునేందుకు కన్నెపిల్లలిలా ముందుకొస్తున్నారో అలాగే భర్తృహీనులను చేసుకునేందుకు పెళ్ళికాని యువకులూ ముందుకు రావాలి ఆ సమయం వచ్చేటంత వరకూ నేను ఒంటరిగానే ఉండదలచుకున్నాను ప్రస్తుత పరిస్థితిలో నా ఆశ సఫలం అయ్యే అవకాశం దాదాపు మృగ్యమే అయినా కూడా నేనా రోజు కోసం ఎదురు చూడదలచుకున్నాను


లావణ్యలో ముందుతరం స్త్రీ కనిపించింది వాళ్ళిద్దరికీ

ఆమె పట్టుదల ముందు- తన ఆదర్శం వెల వెలబోయినట్లనిపించిందతనికి □


# జాతీయ భాషా సమైక్యతా గ్రంథములు

| | |
|---|---|
| 30 రోజులలో తమిళ భాష | వెల రూ. 7.50 |
| .. .. హిందీ భాష | వెల రూ. 7.00 |
| .. .. కన్నడ భాష | వెల రూ. 8.00 |
| .. .. మలయాళ భాష | వెల రూ. 7.50 |
| .. .. సంస్కృత భాష | వెల రూ. 7.00 |
| .. .. ఆంగ్ల భాష | వెల రూ. 11.00 |
| .. .. ఉర్దూ భాష | వెల రూ. 8.50 |
| .. .. మరాఠి భాష | వెల రూ. 6.50 |
| .. .. బెంగాళీ భాష | వెల రూ. 4.50 |
| .. .. పంజాబి భాష | వెల రూ. 6.00 |
| .. .. గుజరాతి భాష | వెల రూ. 5.50 |
| .. .. ఆంగ్ల సంభాషణము | వెల రూ. 7.30 |

పైకనుబరచిన పుస్తకములన్నీ తెలుగు మూలంగా ఇతర భాషలను వ్యాకరణ రీతిగా వ్రాయుటకు చదువుటకు, మాట్లాడుటకు, వుపకరించు గొప్ప గ్రంథములు పుస్తకమును కోరువారు పుస్తకము వెలతో రూ 3 50 చేర్చి M O పంపండి




రూ. 19.75

సులభముగా ఇంగ్లీషు మాట్లాడుటకు
బాలాజీస్ ఈసీ వే టు స్పీక్ ఇంగ్లీష్

బడిలో చదువుకునే విద్యార్థినీ విద్యార్థులకు, ఇంగ్లీషు చదివికూడా వ్యాకరణ సంశయము గలవారికి, వ్యాకరణ లోపములు లేకుండా సరళముగా ఇంగ్లీషు మాట్లాడుటకు వ్రాయుటకు, నేర్పించుటకు ఉపకరించే పుస్తకం! ఉద్యోగులు, వ్యాపారస్తులు, ఇంగ్లీషులో ఎక్కువ పరిజ్ఞానము లేనివారికి, తెలుగుద్వారనే వ్యాకరణ బద్ధంగా ఇంగ్లీషు నేర్చుకొనుటకు ఇది ఒక మంచి సాధనము! ఈ పుస్తకం చదవడం ప్రారంభించగానే.... మీతో బాటుగా ఒక ఉపాధ్యాయుడు ఉన్నట్లే మీరు భావించగలరు!

మీ ఊరిలోని అన్ని బుక్‌షాపుల లోనూ లభిస్తుంది.

ఈ పుస్తకమును కోరువారు పుస్తకము వెలతో రూ 4 50 చేర్చి M O పంపండి
వివరములకు
బాలాజీ పబ్లికేషన్స్
103 పైక్రాఫ్ట్స్ రోడ్డు, మద్రాసు-600 014

BALAJI PUBLICATIONS
103, PYCROFTS ROAD MADRAS-600 014